Prepp Your Personal Exams Guide

# UGC NET PAPER 2 JANUARY 22, 2017 SHIFT 1 TELUGU QUESTION PAPER

**Note :** This paper contains **fifty (50)** objective-type questions, each question carrying **two (2)** marks. Attempt **all** the questions.

సూచన : ఈ ప్రశ్న పత్రంలో యాభై (50) ప్రశ్నలుంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు రెండు (2) మార్కులు. అన్ని ప్రశ్నలకు సమాధానాలు తప్పనిసరిగా వ్రాయాలి.

**I.** క్రింది వాటికి సరైన సమాధానాలు గుర్తించండి.

**1.** స్పర్శ వర్ణాలలో చివరిది

(1) మూర్ధన్య స్పర్శం (2) దంతమూలీయ స్పర్శం

(3) నాదతంత్రీయ స్పర్శం (4) దంత్య స్పర్శం

**2.** ఆధునిక భాషా శాస్త్ర పితామహుడు

(1) హాకెట్ (2) ఛోంస్కీ

(3) బ్లూంఫీల్డ్ (4) గ్లియర్ సన్

**3.** ఎలకూచి బాలసరస్వతి పేరు

(1) గణపవరపు వేంకట కవి (2) మానవల్లి రామకృష్ణ కవి

(3) వేంకట కృష్ణరాయుడు (4) తిరుమల కృష్ణరాయుడు

**4.** కన్యాశుల్కాన్ని నవలగా రాసినవారు

(1) సెట్టి ఈశ్వరరావు (2) ఆవసరాల సూర్యారావు

(3) మహీధర రామమోహనరావు (4) కొడవటిగంటి కుటుంబరావు

www.prepp.in

5. పల్నాటి వీరగాథా గాయకులు

(1) వీర విద్యావంతులు
(2) దాశరులు
(3) పిచ్చుకుంట్లు
(4) వీరముష్టివాళ్ళు

6. అప్పయ్య దీక్షితులు రచించిన అలంకార శాస్త్ర గ్రంథం

(1) చిత్రమీమాంస
(2) కావ్యమీమాంస
(3) కావ్యాలంకారం
(4) శృంగార ప్రకాశిక

7. ఆపద నుండి గట్టెక్కే ఉపాయాన్ని సూచించే పదం

(1) తరుణోపాయం
(2) తరణోపాయం
(3) తఱుణోపాయం
(4) తఱణోపాయం

8. కింది వారిలో విష్ణుకుండినుల వంశానికి చెందిన వారు

(1) నరసింహవర్మ
(2) మహేంద్ర వర్మ
(3) శర్వ వర్మ
(4) మాధవ వర్మ

II. ఈ క్రింది వాటిలో సరైన జతలను గుర్తించండి.

9. కింద పదాలలో పోర్చుగీసు భాషా పదాలు

(i) కోస్తా
(ii) సబ్బు
(iii) జోడు
(iv) డబ్బా

(1) (i), (ii)
(2) (i), (iii)
(3) (iii), (iv)
(4) (ii), (iv)

10. తెనుఁగు, తెలుఁగు పదాలు రూపాంతరాలని భావించిన పండితులు

(i) భద్రిరాజు కృష్ణమూర్తి
(ii) గంటిజోగి సోమయాజి
(iii) కోమర్రాజు లక్ష్మణరావు
(iv) జి.ఎన్. రెడ్డి

(1) (i), (iii)
(2) (ii), (iv)
(3) (i), (iv)
(4) (iii), (iv)

Prepp
Your Personal Exams Guide

11. శ్రీరంగ మహాత్మ్యాన్ని రచించిన కవులు

(i) నేమాని భైరవ కవి (ii) కట్టావరద రాజు

(iii) పట్టుమట్ట సోమనాథ సోమయాజి (iv) చరిగొండ ధర్మన

(1) (i), (ii) (2) (ii), (iii)

(3) (i), (iv) (4) (ii), (iv)

12. తెలంగాణా ఉద్యమ నేపథ్యంలో వచ్చిన రచనలు

(i) త్వమేవాహం (ii) మరోప్రస్థానం

(iii) మఖమలయం (iv) మంటలూ మానవుడు

(1) (ii), (iii) (2) (i), (iii)

(3) (iii), (iv) (4) (i), (ii)

13. యాదవుల కులపురాణం పాడే ఆశ్రిత కులాలు

(i) ఆసాధివాళ్ళు (ii) బుడబుక్కల వాళ్ళు

(iii) పొడపోతలవారు (iv) మందెచ్చుల వారు

(1) (i), (iv) (2) (ii), (iii)

(3) (iii), (iv) (4) (i), (ii)

14. సంచారీ భావాలు

(i) వేపథువు (ii) అమర్షము

(iii) అవహిత్థ (iv) స్వేదము

(1) (i), (ii) (2) (i), (iii)

(3) (ii), (iv) (4) (ii), (iii)

15. హర్షనైషధ వ్యాఖ్యాతలు

(i) మల్లినాథుడు (ii) నారాయణభట్టు

(iii) నీలకంఠుడు (iv) వీరరాఘవుడు

(1) (i), (iii) (2) (i), (iv)

(3) (i), (ii) (4) (ii), (iii)

Prepp
Your Personal Exams Guide

16. గుణగ విజయాదిత్యుడు వేయించిన శాసనాలు

(i) కందుకూరు  (ii) ధర్మవరం
(iii) బెజవాడ  (iv) కురిక్యాల

(1) (i), (iii)  (2) (i), (ii)
(3) (ii), (iv)  (4) (iii), (iv)

17. 'ముత్యాలసరం' ఛందస్సులో రాసిన కవులు

(i) రాయప్రోలు  (ii) కృష్ణశాస్త్రి
(iii) నాయని సుబ్బారావు  (iv) వేదుల సత్యనారాయణశాస్త్రి

(1) (i), (ii)  (2) (i), (iii)
(3) (ii), (iv)  (4) (i), (iv)

III. ఈ క్రింది ప్రశ్నలలోని నిర్దేశ వాక్యాల (ని), హేతు వాక్యాల (హే) పరస్పర సంబంధాలను గుర్తించండి :

18. (ని) పదాదిలో ర, ల వర్ణాలు ఉండడం ద్రావిడ భాషల సహజ లక్షణం కాదు.
(హే) కొన్ని పదాలలో మాత్రమే వర్ణ వ్యత్యయం మూలాన ఏర్పడ్డాయి కాబట్టి.

(1) (ని), (హే) సరైనవి  (2) (ని) సరైనది, (హే) సరికాదు
(3) (ని) సరికాదు, (హే) సరైనది  (4) (ని), (హే) సరైనవి కావు

19. (ని) జ్వలబిల్ దృష్టిలో మూలద్రావిడంలో నాద వర్ణాలు ప్రత్యేక వర్ణాలు.
(హే) తమిళం వంటి భాషలలో నాద వర్ణాలు వాగ్వ్యవహారంలో ఉన్నాయి కాబట్టి.

(1) (ని), (హే) సరైనవి కావు  (2) (ని), (హే) సరైనవి
(3) (ని) సరైనది, (హే) సరికాదు  (4) (ని) సరికాదు, (హే) సరైనది

20. (ని) ఎర్రన ప్రబంధపరమేశ్వర బిరుదాంకితుడు.
(హే) ఆయన ప్రబంధ ప్రక్రియా రచనకు ఆద్యుడు కాబట్టి.

(1) (ని), (హే) సరైనవి.  (2) (ని) సరైనది, (హే) సరికాదు
(3) (ని) సరికాదు, (హే) సరైనది  (4) (ని), (హే) సరైనవి కావు

21. (ని) వీధి భాగవతం సమాహార కళ.
(హే) గీతం, గానం, నృత్యం, అభినయం ప్రాధాన్యం వహిస్తాయి కాబట్టి.

(1) (ని), (హే) సరైనవి  (2) (ని), (హే) సరైనవి కావు
(3) (ని) సరైనది, (హే) సరికాదు  (4) (ని) సరికాదు, (హే) సరైనది

Prepp Your Personal Exam Guide

www.prepp.in

22. (ని) సంస్కృత సాహిత్యం విజ్ఞానానికి భాండాగారం.
(హే) పాశ్చాత్యులు ఆ విషయాన్ని నిరూపించడం చేత.
(1) (ని), (హే) సరైనవి (2) (ని), (హే) సరైనవి కావు
(3) (ని) సరైనది, (హే) సరికాదు (4) (ని) సరికాదు, (హే) సరైనది

23. (ని) తిర్యగనురాగం కూడా కావ్యాలలో వర్ణన యోగ్యమే.
(హే) రసాభాసంలో అది భాగం కాబట్టి.
(1) (ని), (హే) రెండూ సరైనవి (2) (ని), (హే) సరైనవి కావు.
(3) (ని) సరికాదు, (హే) సరైనది (4) (ని) సరైనది, (హే) సరికాదు

24. (ని) తెలుగునాట వీరశైవానికి ఆదరణ తక్కువ.
(హే) ఆరాధ్య శైవాన్ని ఆదరించారు కాబట్టి.
(1) (ని), (హే) సరైనవి (2) (ని) సరైనది, (హే) సరికాదు
(3) (ని) సరికాదు, (హే) సరైనది (4) (ని), (హే) సరైనవి కావు.

25. (ని) క్రీడాభిరామం 'వీథి' అనే ప్రక్రియకు చెందింది.
(హే) వీథిని రూపక ప్రక్రియలో ధనంజయుడు చేర్చాడు కాబట్టి.
(1) (ని), (హే) సరైనవి (2) (ని), (హే) సరైనవి కావు
(3) (ని) సరైనది, (హే) సరికాదు (4) (ని) సరికాదు, (హే) సరైనది

26. (ని) 'బాలనాగమ్మ కథ' అద్భుత రస ప్రధానమైంది.
(హే) మాయల ఫకీర్ వంటి పాత్రలు ఉన్నాయి కాబట్టి.
(1) (ని), (హే) సరైనవి (2) (ని) సరైనది, (హే) సరికాదు
(3) (ని) సరికాదు, (హే) సరైనది (4) (ని), (హే) సరైనవి కావు.

IV. క్రింది వాటిలో సరైన క్రమాన్ని గుర్తించండి.

27. (1) ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు, వైకృత పద స్వరూప నిరూపణము, ఆంధ్రభాషా వికాసం, ప్రాచీనాంధ్ర శాసనాలు.
(2) ఆంధ్ర భాషా వికాసము, ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు, ప్రాచీనాంధ్ర శాసనాలు, వైకృత పదస్వరూప నిరూపణము.
(3) ఆంధ్ర భాషా వికాసము, వైకృత పద స్వరూప నిరూపణము, ప్రాచీనాంధ్ర శాసనాలు, ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు.
(4) ఆంధ్ర భాషా వికాసము, వైకృత పద స్వరూప నిరూపణము, ఆదునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు, ప్రాచీనాంధ్ర శాసనాలు.

28. (1) సంపంగి, సంపెంగ, చంపక, చంపగ
(2) చంపక, చంపగ, సంపెంగ, సంపంగి.
(3) సంపంగి, సంపెంగ, చంపక, చంపగ.
(4) సంపంగి, చంపగ, సంపెంగ, చంపక.

29. (1) శ్రీవిల్లిబుత్తూరు వర్ణనం, యామునాచార్య వృత్తాంతం, గోదా కల్యాణం, మధుర వర్ణనం.
(2) మధుర వర్ణనం, యామునాచార్య వృత్తాంతం, గోదా కల్యాణం, శ్రీవిల్లిబుత్తూరు వర్ణనం.
(3) శ్రీవిల్లిబుత్తూరు వర్ణనం, గోదా కల్యాణం, మధుర వర్ణనం, యామునాచార్య వృత్తాంతం.
(4) శ్రీవిల్లిబుత్తూరు వర్ణనం, మధుర వర్ణనం, యామునాచార్య వృత్తాంతం, గోదా కల్యాణం.

30. (1) మీ పేరేమిటి, సన్నజీవాలు, లలిత, వింత విడాకులు.
(2) లలిత, మీ పేరేమిటి, సన్న జీవాలు, వింత విడాకులు.
(3) వింత విడాకులు, సన్న జీవాలు, లలిత, మీ పేరేమిటి.
(4) సన్న జీవాలు, లలిత, వింత విడాకులు, మీ పేరేమిటి.

31. నేదునూరి గంగాధరం గేయ సంపుటాలు.
(1) మున్నీరు, మేలుకొలుపు పాటలు, సెలయేరు, పిన్నేరు.
(2) పిన్నేరు, సెలయేరు, మున్నీరు, మేలు కొలుపు పాటలు, సెలయేరు.
(3) మేలుకొలుపు పాటలు, సెలయేరు, పిన్నేరు, మున్నీరు.
(4) సెలయేరు, పిన్నేరు, మున్నీరు, మేలుకొలుపు పాటలు.

32. (1) రంగ నాయకమ్మ, బసవరాజు రాజ్యలక్ష్మి, పాటిబండ్ల రజని, ఇల్లిందుల సరస్వతీ దేవి.
(2) పాటిబండ్ల రజని, రంగనాయకమ్మ, బసవరాజు, రాజ్యలక్ష్మి, ఇల్లిందుల సరస్వతీ దేవి.
(3) బసవరాజు రాజ్యలక్ష్మి, ఇల్లిందుల సరస్వతీ దేవి, రంగనాయకమ్మ, పాటిబండ్ల రజని.
(4) ఇల్లిందుల సరస్వతీదేవి, బసవరాజు రాజ్యలక్ష్మి, రంగనాయకమ్మ, పాటిబండ్ల రజని.

33. (1) బామహుడు, విద్యానాధుడు, ఆనందవర్ధనుడు, జగన్నాథ పండితరాయలు.
(2) ఆనందవర్ధనుడు, భామహుడు, విద్యానాధుడు, జగన్నాథ పండితరాయలు.
(3) భామహుడు, ఆనందవర్ధనుడు, విద్యానాధుడు, జగన్నాథ పండితరాయలు.
(4) ఆనందవర్ధనుడు, బామహుడు, జగన్నాథ పండితరాయలు, విద్యానాధుడు.

34. (1) కథా సరిత్సాగరం, భేతాళ పంచవింశతి, బృహత్కథ, సింహాసన ద్వాత్రింశిక.
(2) కథా సరిసత్సాగరం, బృహత్కథ, భేతాళ పంచవింశతి, సింహాసన ద్వాత్రింశిక.
(3) కథా సరిత్సాగరం, భేతాళ పంచవింశతి, సింహాసన ద్వాత్రింశిక, బృహత్కథ.
(4) బృహత్కథ, కథాసరిత్సాగరం, భేతాళ పంచవింశతి, సింహాసన ద్వాత్రింశిక.

www.prepp.in

35. (1) అన వేమారెడ్డి, అన పోతారెడ్డి, పెదకోమటి రెడ్డి, కుమారగిరి రెడ్డి.
(2) పెదకోమటి వేమారెడ్డి, అన పోతారెడ్డి, అన వేమారెడ్డి.
(3) అనపోతా రెడ్డి, అన వేమారెడ్డి, కుమారగిరి రెడ్డి, పెదకోమటి వేమారెడ్డి.
(4) కుమారగిరి రెడ్డి, అన వేమారెడ్డి, అనపోతారెడ్డి, పెదకోమటి వేమారెడ్డి.

36. (1) సర్వేశ్వర శతకం, నీతిసీస శతకము, సింహాద్రి నారసింహ శతకము, సిరిసిరిమువ్వ శతకము.
(2) సర్వేశ్వర శతకం, సింహాద్రి నారసింహ శతకము, నీతి సీస శతకము, సిరిసిరిమువ్వ శతకము.
(3) సర్వేశ్వర శతకము, సింహాద్రి నారసింహ శతకము, సిరిసిరిమువ్వ శతకము, నీతి సీస శతకము.
(4) సర్వేశ్వర శతకం, సింహాద్రి నారసింహ శతకము, సిరిసిరిమువ్వ శతకము, నీతి సీస శతకము.

V. క్రింది వాటిలో సరైన జతగల వరుసను గుర్తించండి.

37. (a) నిబద్ధ + అనిబద్ధ పదాంశాలు (i) అక్కయ్య
(b) అనిబద్ధ + నిబద్ధ పదాంశాలు (ii) చుట్టఱికం
(c) నిబద్ధ + నిబద్ధ పదాంశాలు (iii) కాయలు
(d) అనిబద్ధ + అనిబద్ధ పదాంశాలు (iv) మేనమామ

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (iv) | (iii) | (ii) | (i) |
| (2) | (ii) | (iii) | (i) | (iv) |
| (3) | (iii) | (ii) | (iv) | (i) |
| (4) | (iv) | (ii) | (i) | (iii) |

38. (a) పి.ఎస్. సుబ్రహ్మణ్యం (i) ఆంధ్ర భాషా చరిత్ర
(b) కోరాడ రామకృష్ణయ్య (ii) ఆంధ్ర భాషా వికాసం
(c) గంటిజోగి సోమయాజి (iii) సంధి
(d) చిలుకూరి నారాయణరావు (iv) ఆధునిక భాషా శాస్త్ర సిద్ధాంతాలు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (iv) | (iii) | (ii) | (i) |
| (2) | (i) | (ii) | (iv) | (iii) |
| (3) | (ii) | (i) | (iii) | (iv) |
| (4) | (iv) | (i) | (ii) | (iii) |

39. (a) నారప సూరన (i) రమా పరిణయం
(b) రామరాజు రంగప్పరాజు (ii) వామన పురాణం
(c) పొన్నతోట ఔబళకవి (iii) సాంబోపాఖ్యానం
(d) తరిగొండ వెంగమాంబ (iv) వనమాలీ విలాసం

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (ii) | (i) | (iv) | (iii) |
| (2) | (i) | (ii) | (iv) | (iii) |
| (3) | (ii) | (iii) | (iv) | (i) |
| (4) | (iv) | (iii) | (ii) | (i) |

40. (a) ఉప్పల లక్ష్మణరావు (i) అనంతం

(b) గుర్రం జాషువా (ii) నాలో నేను

(c) శ్రీ శ్రీ (iii) బతుకు పుస్తకం

(d) భానుమతి రామకృష్ణ (iv) నా కథ

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (i) | (iii) | (iv) | (ii) |
| (2) | (iv) | (ii) | (iii) | (i) |
| (3) | (iii) | (iv) | (i) | (ii) |
| (4) | (ii) | (iv) | (i) | (iii) |

41. (a) దశ రూపక వ్యాఖ్యాత (i) మల్లినాధుడు

(b) నాట్యశాస్త్ర వ్యాఖ్యాత (ii) ధనికుడు

(c) సరస్వతీ కంఠాభరణ వ్యాఖ్యాత (iii) అభినవ గుప్తుడు

(d) ఏకావళి (iv) రత్నేశ్వరుడు

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (i) | (ii) | (iii) | (iv) |
| (2) | (ii) | (iii) | (iv) | (i) |
| (3) | (i) | (iv) | (iii) | (ii) |
| (4) | (ii) | (i) | (iii) | (iv) |

42. (a) అమరసింహుడు (i) నిరుక్తము

(b) యాస్కుడు (ii) దేశినామమాల

(c) హేమచంద్రసూరి (iii) శబ్దకల్పద్రుమం

(d) రాధాకాంతదేవుడు (iv) నామ లింగాను శాసనము

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (i) | (iv) | (ii) | (iii) |
| (2) | (ii) | (iv) | (iii) | (i) |
| (3) | (i) | (ii) | (iii) | (iv) |
| (4) | (iv) | (i) | (ii) | (iii) |

Prepp Your Personal Exams Guide

**43.** (a) ఉదయని — (i) బులుసు సీతారామశాస్త్రి

(b) సమాలోచన — (ii) శ్రీపాద కృష్ణమూర్తి

(c) గోల్కొండ — (iii) కొంపెల్ల జనార్దనరావు

(d) గౌతమి — (iv) సురవరం ప్రతాపరెడ్డి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (i) | (ii) | (iii) | (iv) |
| (2) | (ii) | (iv) | (i) | (iii) |
| (3) | (iii) | (i) | (iv) | (ii) |
| (4) | (iv) | (ii) | (iii) | (i) |

**44.** (a) శివసాగర్ — (i) చేతనా వర్తం

(b) వే. నరసింహా రెడ్డి — (ii) నవ్య సంప్రదాయం

(c) దుర్భాక రాజశేఖర శతావధాని — (iii) అభ్యుదయ కవిత్వం

(d) ఆవంత్స సోమసుందర్ — (iv) విప్లవ కవి

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (iv) | (i) | (ii) | (iii) |
| (2) | (i) | (iv) | (iii) | (ii) |
| (3) | (iv) | (ii) | (i) | (iii) |
| (4) | (ii) | (i) | (iv) | (iii) |

**45.** (a) ఆంధ్రప్రదేశ్ — (i) తెరుక్కూత్తు

(b) కర్ణాటక — (ii) కూడియాట్టం

(c) తమిళనాడు — (iii) దొడ్డాట

(d) కేరళ — (iv) వీథి భాగవతం

| | (a) | (b) | (c) | (d) |
|---|---|---|---|---|
| (1) | (iv) | (iii) | (i) | (ii) |
| (2) | (i) | (iv) | (iii) | (ii) |
| (3) | (iii) | (i) | (iv) | (ii) |
| (4) | (iv) | (ii) | (iii) | (ii) |

Prepp
Your Personal Exams Guide

**VI.** కింది పద్యాన్ని చదివి, ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

అరుణ గభస్తి బింబముదయాద్రి పయిన్ బొడ తేర గిన్నెలో
పెరుగును వంటకంబు వడ పిందియలన్ కుడు వంగ బెట్టు ని
ర్భర కరుణా ధురీణ యగు ప్రాణము ప్రాణము తల్లి యున్నదే
హర హర! యెవ్వరింక కడుపారగ పెట్టెదరీప్సి తాన్నముల్

**46.** 'గభస్తి' అనగా

(1) చంద్రుడు (2) బుధుడు

(3) రవి (4) గురుడు

**47.** ఈ పద్యంలో వేదన పడుతున్న వ్యక్తి ఎవరు ?

(1) సుకుమారుడు

(2) చిఱుతొండనంబి

(3) గుణనిధి

(4) నచికేతుడు

**48.** కరుణాధురీణమైన తల్లి ఎవరు ?

(1) సోమిదేవమ్మ (2) లీలావతి

(3) సుశీల (4) శుక్తిమతి

**49.** ఈ పద్యంలో గల జగణాలు ఎన్ని ?

(1) 15 (2) 14

(3) 16 (4) 10

**50.** ఈ పద్య రచయిత పేరేమిటి ?

(1) పోతన (2) కృష్ణదేవరాయలు

(3) రామరాజ భూషణుడు (4) శ్రీనాథుడు

---

Prepp
Your Personal Exams Guide

Space For Rough Work

Prepp
Your Personal Exam Guide